మనం
కృష్ణా / గుంటూరు
ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు
శనివారం | 18 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 12





## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రను విజయవంతం చేయండి

8 లో









# విద్యా ప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట

9 లో

**పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో రాజీలేదు**

**విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

పి.మీరాహుస్సేన్ ఖాన్
-విజయవాడ, మనంబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత విద్యా ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని.. పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ క్షేత్రస్థాయి సందర్శనల్లో భాగంగా శుక్రవారం నందిగామలోని డీవీఆర్ కాలనీ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో ముచ్చటించి విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానాలపై సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పోషక విలువలతో కూడి, ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం ఉందో లేదో చూశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు అందిస్తున్న భోజనం రుచి, నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించిందని.. ఈ పథకం విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతం, విద్యా పురోగతిపై సానుకూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.. తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు.

## నేరస్తులు తస్మాత్ జాగ్రత్త

- బెట్టింగ్ లకు పాల్పడే వారిపై ఉక్కుపాధం
- 360 డిగ్రీల నిఘా
- ఎవ్వరిని ఉపేక్షించేది లేదు.
- నేరం చేస్తే ఎట్టి పరిస్థితులలో తప్పించుకోలేరు
- ఎటువంటి నేరాలలో పట్టుబడిన వారందరికి డ్రగ్ టెస్ట్
- నేరం చేయాలంటే బయపడే విధంగా అష్ట దిగ్బంధన చర్యలు
- నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు

12 లో



## గుంటూరులో మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

7 లో



## నిర్దేశిత సమయానికి లక్ష్యాలు పూర్తి కావాలి

గుంటూరు కలెక్టర్ సాయి కాంత్ వర్మ

3 లో





9 లో

## హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

## ప్రపంచ హీమోఫీలియా దినోత్సవం

రాష్ట్ర స్థాయి అవగాహన
మంత్రి సత్య కుమార్ యాదవ్




3 లో

## ఘనంగా వల్లభనేని అనుదీప్ జన్మదిన వేడుకలు



**కోడూరు,ఏప్రిల్ 17,(మనం న్యూస్ )**ః కోడూరు పిఎస్ఎస్ చైర్మన్ పూతబోయిన కరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరీ తనయుడు, యువ నేత వల్లభనేని అనుదీప్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి కోడూరు పిఎస్పీఎస్ చైర్పర్సన్ పూతబోయన కరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య పాల్గొన్నారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కేకలు పార్టీ నేతలు కట్ చేసి అనుదీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కోడూరు పట్టణాధ్యక్షుడు కోట రాంబాబు,బడే భవనారాయణ, రేపల్లె రవీంద్ర, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, ముద్దినేని చంద్రరావు, మల్లా వెంకటేశ్వరరావు, కడవకొల్లు మల్లీ,రతన్ కుమార్, మంగళగిరి శ్రీనివాసరావు, బెల్లంకొండ సుబ్బయ్య,బచ్చు పూర్ణచంద్రరావు, పెద్ది బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో నానో మెటీరియల్స్ సింథసిస్, క్యారెక్టరైజేషన్ అంశంపై నిపుణుల ఉపన్యాసం



**మైలవరం ఏప్రిల్ 17 మనం న్యూస్:** స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ మరియు ఫ్రెష్మన్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నానో మెటీరియల్స్ సింథసిస్ మరియు క్యారెక్టరైజేషన్ అంశంపై నిపుణుల ఉపన్యాసం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూజీసీ - బీఎస్ఆర్ ఫ్యాకల్టీ ఫెలోగా సేవలందిస్తున్న ప్రొఫెసర్ ఎన్. సత్యనారాయణ, నానోసైన్స్ అండ్ టెక్నాలజీ రీసెర్చ్ ల్యాబొరేటరీ, ఫిజిక్స్ విభాగం, పాండిచ్చేరి యూనివర్సిటీ నుండి పాల్గొన్నారు. ఆయన నానో మెటీరియల్స్ రంగంలో జరుగుతున్న తాజా అభివృద్ధులు, వివిధ సింథసిస్ పద్ధతులు మరియు లిథియం - అయాన్ బ్యాటరీలలో వాటి వినియోగాలపై సమగ్రంగా వివరించారు. అలాగే ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీకి చెందిన ఎన్. వెంకటరామయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ (రీసెర్చ్) కార్యక్రమానికి హాజరై తమ పరిశోధనా అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. రమేష్ రెడ్డి, డీన్ (రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్) ఎస్. పిచ్చి రెడ్డి, మరియు ఫ్రెష్మన్ ఇంజినీరింగ్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ టి. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ ఉపన్యాసంలో నానో మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్ పద్ధతులు, వాటి ప్రాముఖ్యత మరియు భవిష్యత్ పరిశోధన అవకాశాలపై విశదీకరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది.




## విపత్తుల నివారణపై విద్యార్థి దశ నుంచే
# అవగాహన కలిగి ఉండాలి



**పామర్రు అగ్నిమాపక అధికారి రాంబాబు**

**పామర్రు, ఏప్రిల్ 17( మనం న్యూస్ ):** విద్యార్థి దశ నుంచే అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలని పామర్రు అగ్నిమాపక దళ అధికారి ఎన్ రాంబాబు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని అడ్డాడ అరవింద ఇంటిగ్రల్ హై స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా రక్షించుకోవాలో ప్రయోగాత్మకంగా మాక్ డ్రిల్ చేసి చూపించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టెమ్ స్కూల్లో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్




**గుంటూరు, ఏప్రిల్ 17: (మనం న్యూస్ ప్రతినిధి)**ః అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గుంటూరు విద్యానగర్లోని స్టెమ్ స్కూల్ మరియు శ్యామలనగర్లోని వెంకటేశ్వర బాల కుటీర్లలో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదం ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితంగా బయటకు వచ్చే విధానం వివరించబడ్డాయి.భవనంలోని తరగతి గదుల నుంచి సేఫ్ అసెంబ్లీ పాయింట్ వరకు క్రమబద్ధమైన, సురక్షితమైన ఎవాక్యుయేషన్ ప్రక్రియ అగ్నిమాపక శాఖ చేరుకోవడానికి ముందే అగ్నిని నియంత్రించే విధానాలు గాయపడిన విద్యార్థులను సురక్షితంగా అసెంబ్లీ పాయింట్కు తరలించే క్రమం ఈ మాక్ డ్రిల్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు అగ్ని ప్రమాదాలపై అవగాహన పొందారు. పాల్గొన్న ప్రముఖులు: స్టెమ్ స్కూల్ కరస్పాండెంట్ కొచ్చర్ల జ్యోతి రాజు వెంకటేశ్వర బాల కుటీర్ కరస్పాండెంట్ ఎన్.దుర్గా రఘురాం.రీజినల్ ఫైర్ ఆఫీసర్ ఎం.ఏ.క్యూ. జిలాని.అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కావూరి కృష్ణారెడ్డి వారి సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా పాఠశాలల్లో అగ్ని సురక్షా ప్రాముఖ్యతను మరింత బలోపేతం చేయడం లక్ష్యమన్నారు.

## 18న స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ**

**గుంటూరు, ఏప్రిల్ 17 : (మనం న్యూస్ ప్రతినిధి)** స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు.స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'వాటర్ - పాజిటివ్ ఆంధ్రా' ('గ్భ్బట-ౌట్జ్జీజీర్భ ఋభీజిట్చ') థీమ్ తో అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలన్నారు.

వర్షపు నీటి సంగ్రహణ (ఖ్బజీఠీభ్బట జ్భిట ఠ్భిట్టజీఱజ) నిర్మాణాల మరమ్మత్తు, పునరుద్ధరణ., చెరువులు, కుంటలు శుభ్రపరచడం, పరిరక్షణ చేయడం., ఇంకుడు గుంతలు నిర్వహణ (ట్భొజు ఇజ్జీట), విస్తరణ., శుద్ది చేసిన నీటి పునర్వినియోగం, ప్రోత్సాహం., నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫోటోలు సాసా యాప్ (ఖిఅఖిఅ ౖఇఇ)లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, ముఖ్య కార్యనిర్వాహక అధికారి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (ఖిఅఖిఅ) కార్యక్రమాలు పక్కాగా జరుగుటకు దృష్టి సారించాలని ఆదేశించారు.

### స్వీయ గణనలో పాల్గొనండి

స్వీయ గణనలో ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియుజిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ కోరారు.ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందని తెలిపారు.ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్లైన్ పోర్టల్ (https://se.census.gov.in) ద్వారా నమోదు చేసుకునేందుకు వీలుగా 15 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న తొలి జనాభా గణనగా ప్రత్యేకత సంతరించుకుందన్నారు. జన గణన వల్ల పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదని చెప్పారు.

పీరియాడికల్ గా జరిగే ఒక కార్యక్రమాన్ని తద్వారా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటాకు ఉపయోగపడుతుందని చెప్పారు.జన గణ నాలో ఓటీపీ కేవలం లాగిన్ కొరకు మాత్రమే అడగడం జరుగుతుందని బ్యాంకు గాని ఇతర సంబంధిత వివరాలు ఇందులో అడగడం జరగదని దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి కుమారి, ఎం.టి.ఎం.సి అదనపు కమిషనర్ శకుంతల పాల్గొన్నారు.



# ప్రపంచ హీమోఫీలియా దినోత్సవం



- రాష్ట్ర స్థాయి అవగాహన
- మంత్రి సత్య కుమార్ యాదవ్

గుంటూరు, ఏప్రిల్ 17, (మనం న్యూస్ ప్రతినిధి)ః ప్రపంచ హీమోఫీలియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులో రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమై, అక్కడి నుంచి వాక్థాన్ రూపంలో బొమ్మిడాల కృష్ణమూర్తి ఆడిటోరియం, భారతీయ విద్యా భవన్ వరకు కొనసాగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వాక్థాన్కు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హీమోఫీలియా బాధితుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఫ్యాక్టర్ ఔషధాల లభ్యతను పెంపొందించడం, ముందస్తు నిర్ధారణను ప్రోత్సహించడం, సమగ్ర వైద్య సేవలను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యమని తెలిపారు. హీమోఫీలియా రోగులకు నాణ్యమైన చికిత్స అందేలా విధాన పరమైన నిర్ణయాలను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.తదుపరి భారతీయ విద్యా భవన్లో జరిగిన రాష్ట్ర స్థాయి అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు: వై.డి. రామారావు రాష్ట్ర చైర్మన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ ఎ. కె. పరిడా, ఐఏయస్ (విరమణ) జనరల్ సెక్రటరీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ పి. రామచంద్ర రాజు .రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ డా.డి.శ్రీహరి రావు.ఖజాంచి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ డా.రమణ యశస్వి . సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గుంటూరు డా. కె.విజయలక్ష్మి .జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, గుంటూరు డా.ఐ.ఎస్. చైతన్య కుమార్ అదనపు ప్రొఫెసర్, ట్రాన్స్ఫ్యూషన్ మెడిసిన్ హీమోథెరపీ. డా. ఎం.బి.ఎస్. వి. ప్రసాద్ - కార్యదర్శి, హీమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ మరియు హీమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ సంయుక్తంగా నిర్వహించాయి. సుమారు 400 మంది హీమోఫీలియా బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకుని, చికిత్స విధానాలు, ప్రొఫైలాక్సిస్, మరియు సమయానికి చికిత్స యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.వైద్య నిపుణులు హీమోఫీలియా నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మరియు జీవన నాణ్యతను మెరుగుపరచే మార్గాలపై సమగ్ర సమాచారాన్ని అందించారు. ముందస్తు నిర్ధారణ సరైన చికిత్సకు తొలి అడుగు అని వారు వివరించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, హీమోఫీలియా బాధితులకు ఫ్యాక్టర్ మందుల అందుబాటు మరియు మెరుగైన వైద్య సేవలను కల్పించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా మనమంతా కలిసి మార్పు తీసుకురాగలం అనే ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు.

# సంగం జాగర్లమూడి వాటర్ పంపింగ్ ప్లాంట్‌ను సందర్శించిన కమిషనర్ మయూర్ అశోక్



గుంటూరు నగరపాలక సంస్థ ఏప్రిల్ 17( మనం న్యూస్ ప్రతినిధి)ః గుంటూరు నగరానికి తక్కెల్లపాడు హెడ్ వాటర్ వరక్స్ తర్వాత ప్రధానమైన త్రాగునీటి సరఫరా కేంద్రమైన సంగం జాగర్లమూడి పంపింగ్ పాయింట్ నుండి పూర్తి సామర్ధ్యంతో నగరానికి త్రాగునీటి సరఫరా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం సంగం జాగర్లమూడిలోని జిఎంసి ఫిల్టరేషన్ పాయింట్, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లోని ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ తొలుత జాగర్లమూడి పంపింగ్ స్టేషన్ పూర్తి సామర్ధ్యం, త్రాగునీటి ట్రీట్మెంట్ విధానం, ల్యాబ్, క్లోరిన్ మిక్సింగ్, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో ప్రస్తుత నీటి లెవల్ వివరాలు అడిగి తెలుసుకొని, ప్లాంట్ ని తనిఖీ చేసి, మాట్లాడుతూ ప్లాంట్ పూర్తి సామర్ధ్యంతో పని చేయాలన్నారు.ప్లాంట్ లో ల్యాబ్ సిబ్బంది విధులు తనిఖీ చేసి, ట్రీట్మెంట్ అనంతరం షిఫ్ట్ ల వారీగా ప్రతి రోజు శ్యాంపిల్స్ తీసి ఏపిసిఎంఎం యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు.క్లారిఫైర్ 24/7 పని చేయాలని,సంప్ ల క్లీనింగ్ ని ఫోటోలతో రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. క్లోరిన్ శ్యాంపిల్స్ ని పరిశీలించి, నిర్దేశిత ప్రమాణంలో క్లోరిన్ ని మిక్స్ చేయాలన్నారు.సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నీటి నిల్వ వివరాలు అడిగి,కొమ్మమూరు కెనాల్ కి సరఫరా జరిగే సమయంలో ట్యాంక్ ని నింపడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ట్రీట్మెంట్ ప్లాంట్ లో సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ,ఏఈ, డిఈఈలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే సిబ్బందితో పాటు పర్యవేక్షణ అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో 5 వందల కిలోవాట్స్ సామర్ధ్యంతో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ని పరిశీలించి, ప్లాంట్ ని విస్తరించడానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఈఈని ఆదేశించారు.సోలార్ ప్యానల్స్ పూర్తి సామర్ధ్యంతో పని చేసేలా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ సతీష్ కుమార్ .ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయానికి లక్ష్యాలు పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ



గుంటూరు, ఏప్రిల్ 17 : (మనం న్యూస్ ప్రతినిధి)ః నిర్దేశిత సమయానికి లక్ష్యాలు పూర్తి కావాల్సిందేనని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు.వివిధ శాఖల ప్రగతిపై జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోరంట్ల నీటి పథకం నెల రోజుల్లో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని, తద్వారా వేసవిలో నీటి ఎద్దడి లేకుండా దోహదపడుతుందని చెప్పారు. బి.ఆర్ స్టేడియం ప్రాంగణంలో ఇండోర్ స్టేడియం టెండర్స్ త్వరగా పూర్తి చేసి పనులు చేపట్టాలని సూచించారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేయుటకు రూ.13 కోట్లు అవసరమని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తెలియజేయగా దానిపై పూర్తి స్థాయి వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి.యం సూర్య ఘర్ పథకం పెద్ద ఎత్తున చేపట్టుటకు మండలాల వారిగా లక్ష్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయుష్ శాఖ క్రింద ఒక సంస్థను ఏర్పాటు చేయుటకు స్థలం పరిశీలన జరిగిందని చెప్పారు.కృష్ణా నగర్ లో రైతు బజార్ త్వరగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు. బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెంలలో గృహ నిర్మాణం పూర్తి చేయుటకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, సాంకేతిక సహాయం అందించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల క్రింద నడుస్తున్న వసతి గృహాలకు ప్రామాణికత నిర్ణయించి తదనుగుణంగా అవసరమగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వసతి గృహాల ప్రస్తుత రూపురేఖలకు సంబంధించిన ఫోటోలను సమర్పించాలని అన్నారు. మండలాల్లో సామాజిక భవనాలు సి.ఎస్.ఆర్ క్రింద చేపట్టుటకు స్థలాలు గుర్తించుటకు తహసిల్దార్ లకు ఆదేశాలు జారీ చేయాలని డి.ఆర్.ఓ కు సూచించారు.అంగన్వాడీ కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, మరమ్మతులను తక్షణం చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దుగ్గిరాల మండలం మోరంపూడి బ్రిడ్జి పనులు నెలరోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. చేబ్రోలు మండలం వేజెండ్ల ఎస్.సి కాలనీలో సామాజిక భవనం నిర్మాణానికి అంచనాలు తక్షణం సమర్పించాలని అన్నారు. శాఖలు సమన్వయంతో పనిచేసి పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ,గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, గుంటూరు నగరపాలక సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ సుందరరామ్ రెడ్డి, పాల్గొన్నారు.

## హెచ్ఎండీ బ్రాండ్ అంబాసిడర్‌గా

# రాఘవ్ జుయల్

గాంధీనగర్ ఏప్రిల్ 17 మనం న్యూస్: వెండితెరతో పాటు ఓటీటీ ప్లాట్ఫామ్స్పైతనదైన శైలి నటనతో, వినోదంతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ నటుడు రాఘవ్ జుయల్తో తమభాగస్వామ్యాన్ని ప్రముఖ స్మార్ట్ఫోన్ బ్రాండ్ హెచ్ఎండీ అధికారికంగా ప్రకటించింది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న రాఘవ్.. నేటి తరం పాన్-ఇండియా స్టార్గా ఎదిగారు. ముఖ్యంగా జెన్-జీ, మిలీనియల్ ప్రేక్షకులలో ఆయనకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఏమాత్రం కల్మషం లేని సహజత్వం, చురుకైన సమయస్ఫూర్తి, తనదైన ప్రత్యేక శైలితో నేటి యువతకు ఆయన ఎంతో దగ్గరయ్యారు. కొత్తదనాన్ని, స్వేచ్ఛను కోరుకునేనేటి తరానికి రాఘవ్ వ్యక్తిత్వం అచ్చంగా సరిపోతుంది. త్వరలో మార్కెట్లోకి రాబోతున్న హెచ్ఎండీ సరికొత్త స్మార్ట్ఫోన్ సిరీస్కు రాఘవ్ బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తారు. హోర్డింగ్స్, పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా, వీడియో ప్లాట్ఫామ్స్, ఇన్ఫ్లుయెన్సర్ నెట్వర్క్స్ ఇలా అన్ని మాధ్యమాల్లో జరగబోయే భారీ ప్రచార కార్యక్రమాల్లో రాఘవ్ తనదైన ఎనర్జీతో సందడి చేయనున్నారు.



# సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- తన కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చని
- త్వరలో ఈస్ట్ నియోజకవర్గ ప్రజల కోసం టోల్ ఫ్రీ
- ప్రజాదర్బార్‌తో ప్రజలకు మరింత చేరువయ్యామని
- గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డుల్లో కోత
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా
- ప్రజాదర్బార్ లో 164 అర్జీలు
- తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు తూర్పు ఏప్రిల్ 17 (మనం న్యూస్ ప్రతినిధి)**: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం ప్రజాదర్బార్ ద్వారా కలిగిందని,ఇది తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు.అయ్యా రేషన్ కార్డు ఇచ్చారు.అందులో పేర్లు తప్పులుగా వచ్చాయి. సరి చేయించండి అంటూ ఒకరు. పింఛన్ కోసం ఎన్నో రోజులుగా కాళ్లరిగేలా తిరుగుతున్నాం. పింఛన్ ఇప్పించండయ్యా అంటూ మరొకరు.జగన్ ప్రభుత్వంలో సెంటు స్థలం ఇచ్చామని పట్టా చేతిలో పెట్టారు.కానీ స్థలం ఎక్కడ ఉందో చూపించ లేదు అంటూ ఇంకొకరు ఎమ్మెల్యే నసీర్ కు అర్జీలు అందజేశారు.వివిధ సమస్యలపై మొత్తం 164 అర్జీలు దాఖలు కాగా కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ఫోన్ లో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపడతామని అర్జీదారులకు హామీ ఇచ్చారు.త్వరలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని,పెద్ద ఇల్లు ఉందని,ఇలా ఏవేవో కుంటిసాకులు చెప్పి పింఛన్లు, రేషన్ కార్డులకు ఎగనామం పెట్టారని తెలిపారు.దీంతో ప్రజాదర్బార్ లో ఎక్కువ శాతం పింఛన్లు,రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ పెంచితే,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని తెలిపారు.రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే కడుపు నిండా ఆహారం పెట్టే గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. అగ్గిపెట్టెలులాంటి సెంటు భూమి ఇచ్చి నిరుపేదల జీవితాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేసి ప్రజలతో శభాష్ అనిపించుకున్నారని వివరించారు.గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం 18 నెలల కాలంలోనే మెగా జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నామని చెప్పారు.ఏ సమస్య వచ్చినా గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.



# జనగణన సర్వే గురించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులుతో చర్చించిన డిప్యూటీ కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ, ఏప్రిల్ 17 (మనం న్యూస్ ప్రతినిధి)**: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎలక్ట్రోల్ మ్యాపింగ్ 95 గుంటూరు తూర్పు, 94 పశ్చిమ నియోజకవర్గాల్లో 60 శాతంకి పైగా మ్యాపింగ్ జరిగిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఏఈఆర్ఓ, డిప్యూటీ కమిషనర్ సాంబశివరావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని డిప్యూటీ కమిషనర్ చాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవల్ ఏజంట్లను నియమించుకొని వివరాలను తమకు అందించాలని కోరారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జరిగే సర్వేని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించి, సర్వే వేగవంతానికి సహకరించాలన్నారు. త్వరలో బిఎల్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంయుక్త సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.అలాగే దేశ వ్యాప్తంగా ప్రభుత్వం జనగణన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో వారి వారి రాజకీయ పార్టీల ప్రతినిధులు మరుయు కార్యకర్తలు స్వీయ జనగణన చేసుకోవాలని తెలిపారు.రాజకీయ పార్టీల సమావేశాల్లో కూడా ఈ జనగణన గురించి కార్యకర్తలకు, ప్రజలకు తెలిపి వారి వివరాలను స్వీయ జనగణన చేసుకునే విధంగా అవగాహనా కలిగించాలని తెలియచేశారు. సమావేశంలో ఎలక్షన్ డి.టి నాగమల్లేశ్వర రావు, ఓంకార్ (టి.డి.పి), త్రినాద్ (జనసేన),డి. సత్యనారాయణ (బిజెపి), డి.జాన్ బాబు (వైఎస్ఆర్సీపీ), సుదీర్ బాబు(కాంగ్రెస్), సిహెచ్.వాసు (బిఎస్పీ), తాతా సేవా కుమార్ (అమ్ ఆద్మీ పార్టి), ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన మహోత్సవం

**మూడు సంవత్సరాలుగా నిరంతర సేవ ప్రతి అమావాస్యకు 4000 మందికి అన్నప్రసాదం**

**భక్తి-సేవల మహాయజ్ఞంగా శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ అన్నదానం ప్రతి అమావాస్యకు వేల మందికి అన్నప్రసాదం**

**ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు**

**మూడు ఏళ్లుగా నిరంతర సేవ - ప్రతి అమావాస్యకు వేల మందికి అన్నప్రసాదం**

**మంగళగిరి, ఏప్రిల్ 17, మనం న్యూస్**: శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్నదాన మహోత్సవం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం మంగళగిరి శివాలయం సమీపంలోని శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మెట్ల మార్గం వద్ద జరిగిన ఈ సేవా కార్యక్రమం భక్తి, సేవాభావానికి ప్రతీకగా నిలిచింది. ప్రతినెల అమావాస్య రోజున నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా ఎలాంటి విరామం లేకుండా కొనసాగుతూ విశేష ఆదరణ పొందుతోంది. ప్రతి సారి సుమారు నాలుగు వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలుస్తోంది. కార్యక్రమ స్థలానికి ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి, క్రమపద్ధతిలో అన్నప్రసాదం స్వీకరించారు... ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, అన్నప్రసాదం పంపిణీలో పాల్గొని భక్తులకు సేవలందించారు. ఆయనతో పాటు ట్రస్ట్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ, పరమశివుని కృపతో పాటు భక్తులు, దాతల సహకారంతో ఈ అన్నదాన యజ్ఞం నిరంతరంగా కొనసాగుతుండటం సంతోషకరమని తెలిపారు. ప్రతి అమావాస్యకు 4000 వేలా మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించడం మాకు ఆధ్యాత్మిక తృప్తిని ఇస్తోంది. ఆకలితో వచ్చిన వారు సంతృప్తిగా వెళ్లడం కన్నా గొప్ప ఆనందం మాకు లేదు అని అన్నారు.ఈ సేవా కార్యక్రమం వెనుక సుమారు 40 మంది దాతల సహకారం ఉందని, వారి ఉదార సహాయంతోనే ఇంత పెద్ద స్థాయిలో అన్నదానం నిర్వహించడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. తీవ్ర వేసవి వేడిలో దాహంతో అలమటిస్తున్న వాహనదారులు, పాదాచారులకు ఉపశమనం కలిగించేందుకు చలివేంద్ర ఏర్పాటు చేసినట్లు పందేటి సాంబశివరావు తెలిపారు . ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా ఆయన ఆధ్వర్యంలో సగర సంక్షేమం కార్యాలయం వద్ద, గౌతమ్ బుద్ధ రోడ్డువెంబడి మజ్జిగ, చల్లని మంచినీటి పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది.భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించాలనే సంకల్పంతో ఉన్నామని తెలిపారు..కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, స్థానిక ప్రజలు ట్రస్ట్ సేవలను అభినందిస్తూ, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కలవకొల్లు వెంకయ్య, గండికోట శ్రీనివాసరావు, కర్నాటి శివ సత్యనారాయణ, నంగళం ప్రసాద్, కగ్గా శ్రీను, దుంపల సోములు, కటారి విష్ణుమూర్తి, కోదాటి శ్రీనివాసరావు, వాసు గోల్డ్, గండికోట అచ్చయ్య, పేరు బోయిన వెంకటేశ్వరరావు, శ్రీహరి, చిరుమామిళ్ల రంగారావు, పంచల శివన్నారాయణ, రెడ్డి వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, ముద్రబోయిన శ్రీనివాసరావు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, బల్ల పార్థసారథి, భోజన పల్లి తాండవ, ఉద్దంటి మురహరి, పుప్పాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పాలనకు ప్రతిబింబంగా 'ప్రజాదర్బారు'



వత్సవాయిలో ప్రజాదర్బారు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట ఏప్రియల్ 17 మనం న్యూస్ః ప్రజాస్వామ్య పాలనకు ప్రతిబింబంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తోందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి గ్రామంలో శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక అయిన ప్రజాదర్బారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షత వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఓపిగ్గా విని, వాటిని సంబంధిత అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలు సమర్పించిన అర్జీలలో ఇళ్ల నిర్మాణం, ఇళ్ల స్థలాలు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రైస్ కార్డులు, ఉపాధి అవకాశాలు, పెన్షన్లు, దివ్యాంగుల సర్టిఫికెట్లు, మున్సిపల్ సేవలు మరియు ఇతర రెవెన్యూ సేవలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసి బాధ్యతాయుతంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, అధికారులు, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాదర్బారు వేదికలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు, చిట్టూరి రమేష్,చిట్టూరి సుభాష్ ,సాగర్ల కృష్ణవేణి, కనతాల రామకృష్ణ, ఉప్పుగండ్ల రాధాకృష్ణ,ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, నర్మనేని శ్రీను, నెల్లూరి శ్రీను, చెన్న బాలకృష్ణ, కర్నాటి రఘు, ఆదిమళ్ల రమేష్,కనతాల నారాయణ, కొమ్మినేని శ్రీనివాసరావు, నంబూరి శ్రీనివాసరావు ,పెంటేల నరేష్, బంధం నాగేశ్వరరావు,దారెల్లి చిరంజీవి, వంకాయలపాటి శ్రీను, పాపగంటి వెంకటప్పయ్య, అప్పారావు, గోపాలరావు ,కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది అంకితభావంతో పనిచేయండి



డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని సుబ్బారావు

పామర్రు ఏప్రిల్ 17 (మనం న్యూస్ )ః గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అంకితభావంతో పనిచేయాలని పామర్రు మండల జీవిస్డబ్ల్యు బొమ్మసాని సుబ్బారావు సూచించారు. శుక్రవారం ఆయన నియోజవర్గ కేంద్రమైన పామర్రు పట్టణంలో గల రెండు,మూడు, నాలుగు, ఐదు సచివాలయాలన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉద్యోగులహాజరు రిజిస్టర్, రికార్డులు పరిశీలించారు. సచివాలయ ఉద్యోగుల పనితీరు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను నిర్ణిత సమయంలో ప్రతి ఒక్కరుక్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లక్ష్యాలను అధికమించాలన్నారు. సంబంధిత సచివాలయ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు పై ప్రజల్లోవాట్సాప్ గవర్నెన్స్ పట్ల అవగాహన పెంచాలని సూచించారు. అనంతరం సర్వేల తీరుతెన్నులు పై క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించారు. సర్వేలకు ప్రజలు తప్పకసహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ సహాయ కురాలు కంటమనేని పల్లవి ఎమ్మెస్ కే రాజేశ్వరి, డిఏహుస్సేన్, నాలుగోకార్యదర్శి బోసు,డి ఏ నవీన్పాల్గొన్నారు.

## మొక్కజొన్న కోనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట ఏప్రియ ల్ 17 మనం న్యూస్ః మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.వత్సవాయి గ్రామం లో జగ్గయ్యపేట వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ స్థానిక రైతులు, నాయకులతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు తమ పంటలను సరైన ధరకు అమ్ముకునేందుకు మొక్కజొన్న కేంద్రాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రస్తుతం ఈ కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యవర్తుల ఆధీనంలో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోతే, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. ఎన్నిసార్లు చెప్పినా మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయలేని అసమర్థ కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి కేంద్రాలను ప్రారంభించడంతో పాటు, రైతులకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని తన్నీరు నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు యేసుపోగు దేవమణి -శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కూలికపోగు వెంకటేశ్వర్లు, వత్సవాయి, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు, బూడిద నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మెట్టుకోలు నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి




నంబూరి రవి, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, జిల్లా రైతు విభాగ కార్యదర్శి చప్పిడి సాయిబాబా, జిల్లా రైతు విభాగ కార్యవర్గ సభ్యులు మోరే దుర్గ ప్రసాద్, బెదడం సత్యనారాయణ, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగరావు, నియోజకవర్గ యువజన, ఆర్టిఐ విభాగాల అధ్యక్షులు, నరమానేని వెంకటేష్, వాసిరెడ్డి కృష్ణారావు, వత్సవాయి జగ్గయ్యపేట మండల రైతు విభాగాల అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసులు, గూడపాటి శేషగిరిరావు పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

## ఎ.పి.జె. ఎ.సి జగ్గయ్యపేట తాలూకా చైర్మన్ గా ఎ.కుమార్, సెక్రటరీ జనరల్ గా టి.వి.ఎల్.నరసింహారావు లు ఎంపిక

జగ్గయ్యపేట ఏప్రిల్ 17 మనం న్యూస్ః ఏపీ జేఏసీ జగ్గయ్యపేట తాలూకా చైర్మన్ గా ఏ కుమార్ ,సెక్రటరీ జనరల్ గా టీ వీ ఎల్ నరసింహారావులు ఎంపికయ్యారు. జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక ఎ.పి. ఎన్.జి.ఓ కార్యాలయం నందు రాష్ట్ర జె. ఎ.సి వారు ఇచ్చిన షెడ్యూల్ మేరకు జగ్గయ్యపేట తాలూకా జె. ఎ సి కార్యవర్గంను ఎ. పి. ఎన్.జి ఓ లోని అన్ని శాఖలు, వివిధ ఉపాధ్యాయ సంఘాలు,కార్మిక, పెన్షనర్ సంఘాల లో ప్రధాన బాధ్యులు,సభ్యులు కలిసి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎపి.జె. ఎ.సి.జగ్గయ్యపేట తాలూకా చైర్మన్ గా ఎ .పి. ఎన్ .జి.ఓ జగ్గయ్యపేట అధ్యక్షులు ఎ.కుమార్,సెక్రటరీ జనరల్ గా రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి. యు) ఎన్ .టి.ఆర్ జిల్లా సహ అధ్యక్షుడు టి.వి.ఎల్.నరసింహారావు ,వైస్ చైర్మన్ గా టి.బాబురావు(ఏపీ ఎన్జీఓ),జి.భాస్కర రావు(ఏపీ ఎస్ ఆర్ టి సి),ఎస్. కె.అబ్బాస్ అలీ(పెన్షనర్స్ అసోసియేషన్), జాయింట్ సెక్రెటరీ లు గా నేలవల్లి రమేష్(పి.ఆర్.టి. యు,), ఎ.నరసింహారావు (సి.పి.ఎస్), జె.ప్రభాకర్(గ్రామ వార్డు సచివాలయం),కోశాధికారి గా ఎం. కృష్ణయ్య (యు టి ఎఫ్), ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వెంకట రత్నం(రెవెన్యూ),మంగ(పంచాయతీ సెక్రెటరీ గ్రేడ్-2),కుమారి(గ్రామ వార్డు సచివాలయం) ,బీబీ జాన్(ఐ సి డి సి),బి.ఎల్లా రావు(మున్సిపాలిటీ), ఐ.నాగేశ్వరరావ ు(ఆర్.టి.సి),ఆర్.నాగేశ్వరరావు(డి.పి.ఆర్.టి. యు),పి.జానకి(మెడికల్ హెల్త్) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో ఎ.పి. ఎన్.జి. జి ఓ 'టఎన్ .టి. ఆర్ జిల్లా ఉపాధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్ మరియు జగ్గయ్యపేట తాలూకా ఎన్.జి.జి ఓ నాయకులు, వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక , పెన్షనర్ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.




## వేదాద్రి నరసింహస్వామి కళ్యాణ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



జగ్గయ్యపేట ఏప్రియల్ 17 మనం న్యూస్ః జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న స్వామివారి కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ప్రతినిధి, కెసిపి సిమెంట్స్ ఏటీఎం రామ్ ప్రసాద్ మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె. సురేష్ బాబు లు కలసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ కళ్యాణోత్స వ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బెనర్జీ, రాటకొండ విజయేశ్వరరావు,శ్రీనివాసరావు, కోడె శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## వేదాద్రి నరసింహుని బ్రహ్మోత్సవాలకు
# సామినేనిఉదయభానుకు ఆహ్వానం



జగ్గయ్యపేట ఏప్రియల్ 17 మనం న్యూస్ః జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన స్వామి వారి కల్యాణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ప్రతినిధి, కెసిపి సిమెంట్స్ ఏటీఎం రామ్ ప్రసాద్ మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె సురేష్ బాబు లు సామినేని ఉదయభాను కలసి ఆహ్వానించారు.

# చెన్నారావు పాలెం గ్రామంలో రెండేళ్ల చిన్నారిపై అత్యాచారం ప్రయత్నం

▸▸ **ఫోక్సో కేసు నమోదు**

వీరులపాడు, ఏప్రిల్ 17, మనం న్యూస్ః వీరులపాడు మండలంలో గల చెన్నారావుపాలెం గ్రామంలో గురువారం రోజున మైనర్ బాలికపై ఇదే గ్రామానికి చెందిన 60 సంవత్సరాలు వయస్సు గల వ్యక్తి రెండేళ్ల బాలికలను అసభ్యకరంగా ఘోరంగా చేసిన సంఘటనలో బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరులపాడు పోలీస్ స్టేషన్లో ఫోక్సా యాక్టివ్ కేసు నేరస్తుడిపై నమోదు సంఘటన జరిగిన విజయవాడ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి టీడీ ప్రసాద్ గ్రామానికి చేరుకొని కేసు పట్ల విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగటం దురుదుష్టకరం కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు ఇలాంటి సంఘటనలు



జరగకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు మహిళా డిఎస్పి తో పాటు వీరులపాడు ఎస్సై బి అభిమన్యు పాల్గొన్నారు తమ తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని బయటకు వెళుతున్న సందర్భంలో తల్లిదండ్రుల సంరక్షణలో పిల్లల్ని బయటకు పంపియాలని కోరారు.

# గర్భిణీలు పౌష్టికహారం తీసుకోవటం వలన పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటారు

వీరులపాడు, ఏప్రిల్ 17, మనం న్యూస్ః వీరులపాడు మండలంలో చట్టన్నవరం గ్రామములో కల అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం పై తల్లులకు, గర్భిణీ స్త్రీలు లకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అనంతరం అంగన్వాడి టీచర్ కుమారి మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. రోజువారి ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవా లన్నారు. ముఖ్యంగా కాయగూరలు, పాలు, పండ్లు, పప్పు, దినుసులు ఉండే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లు పేదలు ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని వాటిని పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం పరుచుకోవాలని, పౌష్టికా హారం లోపం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అయ్యా కొలకలూరి మరియమ్మ, ఆశా వర్కర్లు, తల్లులు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# పాడి రైతుల సంక్షేమం మీద గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలబడుతున్నది




▸▸ **కృష్ణ మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలాసాని ఆంజనేయులు**

వీరులపాడు,ఏప్రిల్ 17, మనం న్యూస్ః చిల్లకల్లు క్లస్టర్ పరిధిలోని వీరులపాడు మండలం జయంతి, చౌటపల్లి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘములు సందర్శించి పాడి రైతులతో అవగాహన సదస్సు శుక్రవారం ఉదయం నిర్వహించి, 2025 టూ 2026 ఆర్థిక సంవత్సరంకు గాను మూడవ విడత నాలుగు నెలల బోనస్ జయంతి 178159- రూపాయలను, చౌటపల్లి 113521 పాల ఉత్పత్తి దారులకు చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు, సంఘ అధ్యక్షులు ఏస్. కె .కోడెన్ సాహెబ్, జి.యేసుకుమారి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో గౌరవ కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మరియు పాలకవర్గ సభ్యులు చారిత్రాత్మకమైనమా గొప్ప నిర్ణయం రైతుల కష్టానికి సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో, పాలు పోసే రైతులుకు 01.04.2026₹ నుండి లీటరు ధరపై కేజీ ఫ్యాట్ గేదె పాలు కు 820 రూపాయలు నుండి ట్టు850 రూపాయలు మరియు ఆవుపాలకి కేజీ ఫ్యాకెట్ కి 290 నుండి 310 రూపాయలు పెంపు జరిగింది. ఇది సాధారణ నిర్ణయం కాదు - రైతు కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న బాధ్యతాయుతమైన నిర్ణయం. ఈ ధర పెంపుతో పాటు,రైతులకు మరింత ఉపశమనం కలిగించే దిశగా పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నాము. పాడి రైతులకు దాణా సబ్సిడీ అందించడం ద్వారా పశువుల పోషణ ఖర్చును తగ్గించడానికి కృషి చేస్తు,అలాగే పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కాల్షియం మరియు మినరల్ మిక్చర్ను సబ్సిడీపై అందిస్తూ, రైతుల ఆదాయాన్ని పెంచే ఉద్దేశంతో ప్రతి నాణేలకు 10% చొప్పున బోనస్ విధానాన్ని కూడా అమలు చేస్తు వారు ఉత్పత్తి చేసే పాలకు తగిన ప్రోత్సాహకంగా ఈ బోనస్ ఉపయోగపడుతుంది. చైర్మన్ ముందు చూపుతో కామధేను ప్రాజెక్ట్ కింద వీరవల్లి ప్రాంతంలో నిర్మించిన ఫ్యాక్టరీ ద్వారా ఆధునిక సదుపాయాలతో ఫ్యాక్టరీ ద్వారా వడమేరు వరదల సాయం సమయంలో ఒక సంజీవిని లాగా ఉపయోగపడింది. సబ్సిడీ మీద దాన, కాల్షియం, మినరల్ మిక్సర్, 400 రూపాయలు చేసే సెమను కేవలం రైతు ఇంటి వద్దకే 50 రూపాయలకే చేయడం జరుగుతుంది, పశువులకు తక్కువ ప్రీమియంతో ఇన్సూరెన్స్ చేస్తూ ఏ విధంగా అయినా పశువు మరణించినప్పుడు రైతు చేసినంత అమౌంట్ వరకు వారికి ఇన్సూరెన్స్ అమౌంట్ అందజేయడం జరుగుతుంది, మొబైల్ వ్యాన్ ఉచిత క్యాంపులు, సర్వీస్ 24స7 నిరంతరం రైతు ఇంటి వద్దకే అందించడం జరుగుతుంది.రైతు మరణించినప్పుడు 50వేల రూపాయలు తక్షణ సాయం, రైతు ఇంట జరిగే పెళ్లికి కళ్యాణమస్తు పథకం ద్వారా గోల్ కాయిన్, ప్రతిభ సర్వీస్, రైతులకు అవసరమైన ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా గుండె సర్జరీలు, కంటి ఆపరేషన్లు ఉచితంగా యూనియన్ ద్వారా చేయించడం జరిగింది. రైతు బలపడితేనే మన వ్యవస్థ బలపడుతుంది. రైతు నిలబడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలబడుతుంది. రైతుల సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు తీసుకువస్తాము. ప్రతి రైతు ముఖంలో ఆనందం చూడటం మా పెద్ద లక్ష్యం, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత. ఈ చర్యలన్నీ కలిసి రైతులకు తక్షణ ఉపశమనం ఇవ్వడమే కాకుండా, దీర్ఘకాలంలో స్థిరత్వాన్ని కూడా కల్పిస్తాయి. వారి పిల్లల భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో వారు ధైర్యంగా ముందుకు వెళ్లగలుగుతారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చలనం పెరిగి, స్థానిక ఉపాధి అవకాశాలు కూడా విస్తరించే అవకాశం ఉంది. మా లక్ష్యం కేవలం పాలు సేకరించడం కాదు. రైతు జీవితం మారాలి, అతని కుటుంబం అభివృద్ధి చెందాలి. అందుకోసం పశువైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నాము. గ్రామ స్థాయిలోనే సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నాము. పశువుల పోషణ, ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. యువతను కూడా పాడి రంగంలోకి తీసుకురావడం మా ముఖ్య లక్ష్యం. ఈ రంగం లాభదాయకమని, స్థిరమైన ఉపాధిని ఇస్తుందని వారికి నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకు అనుగుణంగా ప్రోత్సాహక కార్యక్రమాలు రూపొందిస్తున్నాము అని తెలియజేశారు. రైతులకు పలు సూచనలు చేశారు. గేద ఈనిన 3 నెలల తర్వాత ఎదగ వచ్చేలా చూసుకోవాలని తప్పనిసరిగా గేదెను చూడు కట్టించాలని రైతులకు తెలియజేశారు మరియు మినరల్ మిక్చర్ క్యాల్షియం డి.వార్మింగ్ సకాలంలో వేయాలి అని పలు సూచన చేశారు తదనంతరం పాడి పశువులకు ఎద చూసి సెమెన్ చెయ్యడానిక్కి ౹ు గన్ ను, పాడి పశువులకు చూడి నిర్దారణ లో నూతన విధానం ఇఆఖీ ని కూడ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రారంభించారు. చిల్లకల్లు క్లస్టర్ మేనేజర్ బి.నరేష్ యూనియన్ డిడి లింగం ప్రసాద్ వెటర్నీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘ పాలకవర్గ సభ్యులు, పాల ఉత్పత్తి దారులు, రైతులు పాల్గొన్నారు.



# కురగల్లు, నీరుకొండ గ్రామాల్లో చెరువుల పరిశీలన




## త్రాగునీటి ప్లాంట్ ఏర్పాటుకు అధికారుల సానుకూలత

మంగళగిరి రూరల్,ఏప్రిల్,17,(మనం న్యూస్)ః జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ చౌదరి , మండల అభివృద్ధి అధికారి మరియు కురగల్లు-నీరుకొండ ప్రత్యేక అధికారి టి. సుగుణమ్మ కలిసి శుక్రవారం కురగల్లు, నీరుకొండ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కురగల్లు గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు, చిన్న చెరువులను మరియు నీరుకొండ గ్రామంలోని వీర్ల చెరువును వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల ప్రస్తుత పరిస్థితిని గమనించిన ప్రత్యేక అధికారి సుగుణమ్మ, చెరువుల అభివృద్ధికి సంబంధించి వెంటనే చేపట్టవలసిన అత్యవసర పనుల గురించి పంచాయతీ అభివృద్ధి అధికారి ధూళిపాళ్ల శేఖర్ తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారధి, శ్రీనివాస్, పార్టీ ప్రెసిడెంట్ రామారావు తదితరులు అధికారులను కలిసి గ్రామ సమస్యలను వివరించారు. ముఖ్యంగా కురగల్లు గ్రామపంచాయతీలో ప్రజల సౌకర్యార్థం త్రాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ను మండల పరిషత్ నిధులతో మంజూరు చేయాలని వారు కోరగా, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి దీనిపై సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అవినాష్ , శివాలయం కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సెక్రటరీ రామరాజు, నరేంద్ర మరియు ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. చెరువుల పునరుద్ధరణతో పాటు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అధికారులు మొగ్గు చూపడంపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా సేవలతో ప్రశంసలు పొందాలి



గాంధీనగర్ ఏప్రిల్ 17 మనం న్యూస్ః జిల్లా గవర్నర్ గా ఎవరు ఎన్నికైనా సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రతి సభ్యుడు, వివిధ స్థాయిలలో పని చేస్తున్న నాయకులు సమిష్టి గా చేయు చేయు కలిపి పని చేస్తేనే అంతర్జాతీయం గా ప్రశంసలు అందుకుంటారు అని వాసవి క్లబ్బుల మాజీ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు . జిల్లా కాన్ఫరెన్స్ విజయవంతం గా నిర్వహింపబడినందుకు గత సంవత్సరం జిల్లా గవర్నర్ అన్నం సాయి సునీత తనకు సహకరించిన వారిని అభినందిస్తూ విజయోత్సవ సభ నిర్వహించి, హజరత్తయ్య గుప్తా ముఖ్య అతిథిగా ఆహ్వానించి రానున్న సంవత్సరాలకు దిశా నిర్దేశం చేయించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా తొలి గవర్నర్ గా 2004 లో సేవలందించి, అంతర్జాతీయ ఖ్యాతి ని జిల్లా కి నిలిపి నేటికి కూడా ప్రతి నాయకుడిని ప్రోత్సహిస్తున్న గుప్తా అభినందనీయుడని ప్రకటిస్తూ, జిల్లా లో వివిధ స్థాయి నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. జిల్లా గవర్నర్ హరిప్రసాద్, మాజీ గవర్నర్ పి వి డి ప్రసాద్, సూర్యప్రకాష్, సురేష్ కుమార్, మానస, నిరంజన్, సుబ్బారావు, కల్పన, దుర్గ, పద్మ, తదితరులు పాల్గొని వారి సందేహాలను గుప్తా కాన్ఫరెన్స్ హాలులో వైభవంగా నిర్వహించారు.

# గుంటూరులో మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర



గుంటూరు ఏప్రిల్ 17 (మనం న్యూస్ ప్రతినిధి)ః మద్యం వ్యాపారంలో ఎక్కడా ఎలాంటి అవకతవకలకు చోటివ్వబోం.గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను అడ్డం పెట్టుకుని జేబులు నింపుకున్నారు.జగన్ రెడ్డి తన సొంత మద్యం బ్రాండ్లతో వేలాది మంది ప్రాణాలు తీశారు.ఎక్సైజ్ సురక్ష, ట్రాక్ అండ్ ట్రేస్ వంటి విధానాలతో ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్న మంత్రి కొల్లు రవీంద్ర.ఏపీ ఎక్సైజ్ వ్యవస్థను సంపూర్ణంగా ప్రక్షాళన చేసి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఎక్సైజ్ కార్యాలయానికి విచ్చేసిన మంత్రి తొలుత మద్యం పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.సిబ్బందితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.శాంపిల్స్ పరిశీలించారు. అనంతరం మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపు స్టాక్ రికార్డుల్ని తనిఖీ చేశారు.ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా బాటిళ్లను స్కాన్ చేసి వివరాలను పరిశీలించారు. షాపుకు వచ్చిన మద్యం కొనుగోలు దారులతో మాట్లాడి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు .అనంతరం మీడియాతో మాట్లాడుతూ.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం.ప్రజలకు నాణ్యమైన మద్యాన్ని అందించాం.గత ఐదేళ్లు ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. సొంత బ్రాండ్లను అమ్మకంతో జేబులు నింపుకున్నారు. క్వాలిటీకి తిలోదకాలిచ్చి కల్తీ మద్యాన్ని అమ్మారు. ఫలితంగా గత ఐదేళ్లలో సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఇప్పటికీ ఆస్పత్రుల్లో ప్రాణాలతో పోరాడుతున్నారు. అందుకే మద్యం అమ్మకాల్లో వినూత్న మార్పులు తీసుకొచ్చే లక్ష్యంతో విశాఖపట్నం, కాకినాడ, చిత్తూరు, కర్నూలు, గుంటూరులో టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. ఊరు నుంచి డిస్టిలరీ,బాటిలింగ్ వరకు అన్ని చోట్ల పరీక్షలు నిర్వహిస్తున్నాం. బ్యాచ్ల వారీగా పరీక్షించిన తర్వాతే షాపులకు తరలిస్తున్నాం. ప్రతి బ్యాచ్ వారీగా పరీక్షించి,మద్యంలో ఎలాంటి రసాయనాలున్నాయనేది కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. వైసీపీ హయాంలో ఏడాదికి సగటున 14 వేల శాంపిల్స్ పరీక్షిస్తే.. ప్రస్తుతం ఏటా నెలా 30 వేలకు పైగా శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నాం.ఫలితంగా నాసిరకమైన మద్యం కనిపించకుండా చేశాం. గత ఐదు సంవత్సరాలు నాణ్యమైన మద్యం బ్రాండ్లను తరిమేసి,కల్తీ బ్రాండ్లను తీసుకొచ్చారు. ఫలితంగా బీర్లు, మద్యం అమ్మకాలు పడిపోయాయి.పొరుగు రాష్ట్రాల నుండి ఏపీకి మద్యం తరలింపు భారీగా పెరిగింది.గత ప్రభుత్వ హయాంలో సుమారు లక్ష కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే డిజిటల్ లావాదేవీలు 1శాతం కూడా లేకుండా మొత్తం క్యాష్ అండ్ క్యారీ విధానంలో జరిపి తాడేపల్లి ప్యాలెస్ నింపుకున్నారు.కానీ నేడు రాష్ట్రంలో సుమారు 40 శాతానికి పైగా లావాదేవీలు డిజిటల్ పేమెంట్ల రూపంలోనే జరుగుతున్నాయి. గతంలో మద్యం షాపులకు ఇండెంట్లు మొత్తం వారికి నచ్చినట్లు చేశారు.డిక్టేటర్ షిప్ కారణంగా కల్తీ మద్యానికి ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి.కానీ నేడు ఆటోమేటెడ్ ఆర్డర్ ఫర్ సప్లై విధానం ద్వారా పారదర్శకతకు ప్రాధాన్యమిచ్చాం.కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రంలో మద్యం అమ్మకాలు పెరగడంతో పాటుగా, పొరుగు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు తగ్గాయి.నాటు సారా నిర్మూలన కోసం నవోదయం 2.0 కార్యక్రమం ప్రారంభించాం.సామాన్యుల కోసం రూ.99 అందుబాటులోకి తీసుకొచ్చాం.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో వైసీపీ నేతలు కుట్రలకు తెరలేపారు. ఉద్దేశ్యపూర్వకంగా మొలకలచెరువు, ఇబ్రహీపట్నంలో కల్తీ మద్యం తయారు చేసి అమ్మేందుకు ప్రయత్నించి,ఆ నెపాన్ని ప్రభుత్వంపై నెట్టారు. కల్తీకి అవకాశమే లేకుండా ఎక్సైజ్ సురక్ష యాప్ కూడా తీసుకొచ్చాం.ఆ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్ను ట్రాక్ అండ్ ట్రేస్ చేయడంతో పాటుగా, తయారీ నుండి ప్రతి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాం.ఏ దశలో కూడా తప్పు జరగడానికి వీల్లేకుండా చర్యలు తీసుకున్నాం. టైమింగ్స్, ఎమ్మార్పీ విషయాల్లో ఉల్లంఘనలకు పాల్పడకుండా అధికారులకు కీలక ఆదేశాలిచ్చాం. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ల్యాబ్లను అవసరం మేరకు మరిన్ని పెంచేలా సన్నాహాలు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ఫలితంగా.పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రవాణా నిలిచిపోయింది.అదే సమయంలో అక్కడి మద్యంతో పోలిస్తే ఏపీలో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండడంతో.సరిహద్దు జిల్లాల్లో అమ్మకాలు కూడా 30-50 శాతం వరకు పెరిగాయి.జగన్ రెడ్డి హయాంలో దేశంలోనే అతిపెద్ద మద్యం కుంభకోణానికి పాల్పడ్డారు. విచారణ పారదర్శకంగా జరుగుతోంది. తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. రాష్ట్రంలోని ప్రతి మద్యం షాపులో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం.ఏ షాప్ ఎప్పుడు తెరుస్తున్నారు, ఎప్పుడు మూస్తున్నారో పరిశీలించడం లక్ష్యంగా ఎక్సైజ్ ఐ యాప్ అందుబాటులో ఉంచాం.ఎక్కడైనా తప్పు జరిగినట్లు గమనిస్తే ప్రజలు స్వచ్ఛందంగా ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పించామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# అర్చకుడి నిజాయితీ.. రూ. లక్ష వాపస్!



నందిగామ, ఏప్రిల్ 17, (మనం న్యూస్)ః నందిగామ మండలం గొల్లమూడి గ్రామం శివాలయ అర్చకుడు సాయిరాం తన నిజాయితీతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. రాగాపురానికి చెందిన ఓ వ్యక్తి పొరపాటున రూ.లక్ష నగదు ఉన్న బ్యాగును రోడ్డుపై పోగొట్టుకున్నారు. ఆ బ్యాగును గుర్తించిన అర్చకుడు, ఏమాత్రం ఆశపడకుండా వెంటనే బాధితుడికి సమాచారం అందించారు. పోలీసుల సమక్షంలో సదరు నగదును యజమానికి క్షేమంగా అందజేశారు. పోయిందనుకున్న సొమ్ము తిరిగి రావడంతో బాధితుడు ఉద్వేగానికి లోనయ్యారు.

# ఘనంగా నెహ్రూ వర్ధంతి వేడుకలు

## మాజీ మంత్రివర్యులు, సీనియర్ నాయకులు, దేవినేని నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



నందిగామ, ఏప్రిల్ 17, (మనం న్యూస్)ః మాజీ మంత్రివర్యులు దివంగత నేత, ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ తండ్రి దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) వర్ధంతి సందర్భంగా విజయవాడ నగరంలో ఆయన విగ్రహానికి నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావుపార్టీ నాయకులతో కలిసి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని నాని, దేవిని అవినాష్ పలువురు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రం ప్రారంభం



**విస్సన్నపేట, ఎప్రిల్17,(మనం న్యూస్):** విస్సన్నపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని తిరువూరు సీఐ గిరిబాబు శుక్రవారం ప్రారంభించారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చే ఫిర్యాదుదారుల దాహార్తిని తీర్చి, ఉపశమనం కలిగించేందుకు ఏర్పాట్లుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అర్జునరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన కలెక్టర్



**నందిగామ,ఎప్రిల్17,(మనం న్యూస్):** నందిగామ మండలం పాత కంచల గ్రామ శివారులోని తత్వవనం ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయం విధానాలను వ్యవసాయశాఖ అధికారులు, తత్వవనం అధినేత మహేంద్ర కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించడంతోపాటు భూమి సారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.

# ఆయుష్ ఆసుపత్రికి కలెక్టర్ స్థల పరిశీలన



**గుంటూరు, ఏప్రిల్ 17,మనం న్యూస్ ప్రతినిధి :** ఆయుష్ ఆసుపత్రి, అనుబంధ సంస్థలు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ప్రత్తిపాడు మండలం నడింపాలెం గ్రామ పరిధిలో స్థల పరిశీలన జరిగింది. గుంటూరు పట్టణానికి అతి సమీపంలో ఆయుష్ ఆసుపత్రి, అనుబంధ సంస్థలు రావడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రను విజయవంతం చేయండి



▶▶ జిల్లా కలెక్టర్ బాలాజీ

**మచిలీపట్నం ఏప్రిల్ 17,(మనం న్యూస్):** ఈనెల 18వ తేదీ శనివారం జిల్లా వ్యాప్తంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జలం జీవం ఇతివృత్తంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై జిల్లా అధికారులు, క్షేత్ర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం ఒక ఇతివృత్తాన్ని (థీమ్) ఎంపిక చేసుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ నెలకు జలం జీవం ఆంధ్ర ఇతివృత్తంతో కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో తిరిగి వర్షపు నీటి ప్రతి బొట్టును ఒడిసిపట్టేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం కోనేటి గుంతలు, నీటి తొట్లు, పర్కులేషన్ ట్యాంకులు తదితర వర్షపు నీటి నిలువ నిర్మాణాలు ఏమున్నాయి గమనించుకొని అవసరమైన ప్రదేశంలో వాటి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో 250 చెరువులను ఉపాధి హామీ పథకం కింద పూడికలు తీసే పనులను మంజూరు చేశామని, అలాగే సప్లై ఛానల్ పూడికలు కూడా తీసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని జల వనరులు పరిశుభ్రంగా నిర్వహించాలని, వాటి చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు అవసరమైన చోటల్లా ఇంకుడు గుంతలు తవ్వాలని ఎక్కడ కూడా మురికినీరు పొరలి రహదారి పైన ప్రవహించకుండా చూడాలన్నారు. ఎక్కడైనా మురికి కాలువలు అసంపూర్తిగా ఉంటే వాటిని పూర్తి చేసి వర్షాలు వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా ముందుగానే పక్కా మురికి కాలువ గాని లేదా కచ్చా మురికి కాలువ గాని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భవనాలలో సజావుగా లేని వర్షపు నీటి నిల్వ నిర్మాణాలను మరమ్మతు చేయించాలని వచ్చే వర్షాకాలం నాటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.తదుపరి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలనుపరిశీలించాలన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో 250 కుటుంబాలకు ఒక క్లాప్ మిత్రలను ఏర్పాటు చేశామని, క్లాప్ మిత్రాలు కనీసం ఒక టన్ను చెత్త తీసుకొని వస్తేనే వారికి జీతాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.వారు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరిస్తున్నారా లేదా అని గ్రామస్తులతో విచారించాలన్నారు.

మండల ప్రత్యేక అధికారులు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న అనంతరం గ్రామంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను సందర్శించి అక్కడ ఇంకుడు గుంతలు గాని, కాంపోస్టు గుంతలు గాని ఉన్నాయా లేదా గమనించి లేనిపక్షంలో వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి గ్రామంలో రీ సర్వే ప్రక్రియ గురించి ఆరా తీయాలని సంబంధిత రైతులు, సాగుదారులకు రెవెన్యూ శాఖ నుండి నోటీసులు అందాయా లేదా వాళ్లకు తెలిసే సర్వే జరిగిందా లేదా అనే వివరాలు తెలుసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు, పాఠశాల ప్రత్యేక అధికారులు ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారు ఉదయం 5 గంటలకే నిద్రలేస్తున్నారా లేదా చదువుకుంటున్నారా లేదా అని విచారించాలన్నారు. వారిని ఆ దిశగా మరొకసారి చైతన్య పరచాలన్నారు. అంతేకాకుండా వారు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ప్రణాళిక రూపొందించుకునేటట్లు మార్గనిర్దేశం చేయాలన్నారు . ఫౌండేషనల్ లిటరసి న్యూమరసి (ఎఫ్ ఎల్ ఎన్) వాలంటీర్లు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏమేరకు చదువు నేర్పుతున్నారో గమనించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పిసిఈఓ డాక్టర్ జె అరుణ, జలవనురుల శాఖ ఎస్ ఈ గుణకర్, డ్వామా పిడి శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారులుగా ఉన్న జిల్లా అధికారులు, డి ఎల్ డి వో లు, ఎంపీడీవోలు,తహసిల్దార్లు, జలవనరుల శాఖ ఇంజనీర్లు, ఏ పీ డి లు,ఏపీవోలు ఎంఈఓ లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# తిరువూరు వీధుల్లో మున్సిపల్ కమిషనర్ తనిఖీలు



**తిరువూరు, ఎప్రిల్17,(మనం న్యూస్):** తిరువూరులో పారిశుద్ధ్య పనుల నిర్వహణను మున్సిపల్ కమిషనర్ మనోజ శుక్రవారం స్వయంగా పర్యవేక్షించారు. ప్రధాన వీధులు, కాలనీల్లో పర్యటించి శుభ్రతను పరిశీలించిన ఆమె, పనులు వేగవంతం చేయాలని కార్మికులకు సూచించారు. పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని, చెత్తను వీధుల్లో వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని కోరారు. పారిశుద్ధ్య లోపాలు లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

# చలివేంద్రం ప్రారంభించిన నగర కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ ఏప్రిల్ 17( మనం న్యూస్ ప్రతినిధి):** నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన నగర కమిషనర్ కే. మయూర్ అశోక్.శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని పార్కింగ్ వద్ద చలివెంద్రాన్ని కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సందర్శకులు, పన్ను చెల్లించడానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేలా ప్రస్తుతం ఉన్న రెండు ఆర్.ఓ ప్లాంట్లకు అదనంగా చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ క్రింద గుంటూరు నగరంలో జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాలలో మరియు నగరంలోని ప్రధాన కూడళ్ళలో చలివెంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నగరంలోని వివిధ ప్రాంతాలలో 14 చలివెంద్రాలను ఏర్పాటు చేయుట జరిగిందని, ఇంకా 30 ప్రాంతాలలో చలివెంద్రాలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఈ జి. వెంకటేశ్వర రావు, ఈ.ఈ లు, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 29న ఎస్ఎస్ఎన్ కళాశాలలో మెగా జాబ్ మేళా

▶▶ బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, ఏప్రిల్ 17 (మనం న్యూస్ ప్రతినిధి):** ఈ నెల 29న ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (అఖిఖిఇ) ఆధ్వర్యంలో నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా బ్రోచర్ ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. జాబ్ క్యాలెండర్లు ప్రకటించి లక్షలాది ఉద్యోగాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిఖిఇ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఏపీలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంబంధిత వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని హాజరవ్వాలని సూచించారు.

# డీలిమిటేషన్ బిల్లుతో ముడి పెట్టకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి



▶▶ సిపిఐ జాతీయ నాయకులు నారాయణ

**గుంటూరు,ఏప్రిల్,17,(మనం న్యూస్ ప్రతినిధి):** మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్తో అనుసంధానం చేయకుండా స్వతంత్రంగా ప్రవేశపెట్టి ఆమోదించాలని, అనంతరం నియోజకవర్గాల పునర్విభజనపై విస్తృతంగా చర్చించవచ్చని సీపీఐ జాతీయ నాయకులు నారాయణ అన్నారు. గుంటూరులో ఆయన ఒక వీడియో సందేశంలో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు న్యాయబద్ధమైనదని, చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఈ బిల్లును వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గీతా ముఖర్జీ సమర్పించిన నివేదిక ఇప్పటికే ఆమోదం పొందిన నేపథ్యంలో, దానిని రాజ్యసభకు పంపించి చట్టరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడం ద్వారా బీజేపీ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను విడివిడిగా తీసుకువచ్చి చర్చించి ఆమోదించాలన్నారు. మహిళలను అడ్డుపెట్టుకుని రాజకీయ లాభాలు పొందే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్యా తెలంగాణ రాష్ట్ర విభజనను భారత విభజనతో పోల్చడం పూర్తిగా అనుచితం, అలాంటి వ్యాఖ్యలు ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి. లోక్సభలో సుష్మా స్వరాజ్, రాజ్యసభలో ఎం. వెంకయ్య నాయుడు తెలంగాణ విభజన బిల్లుకు మద్దతు ఇచ్చి, ప్రజాస్వామ్య పద్ధతుల్లో చట్టాన్ని ఆమోదింపజేశారు. తెలంగాణ విభజనను దేశ విభజనతో పోల్చడం బాధ్యతారాహిత్యమన్నారు. వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి వంటి బీజేపీ ప్రముఖులు ఈ వ్యాఖ్యలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



# విద్యా ప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట

- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో రాజీలేదు
- విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

పి.మీరాహుస్సేన్ ఖాన్

(విజయవాడ,మనం బ్యూరో): ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత విద్యా ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని.. పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ క్షేత్రస్థాయి సందర్శనల్లో భాగంగా శుక్రవారం నందిగామలోని డీవీఆర్ కాలనీ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో ముచ్చటించి విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానాలపై సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పోషక విలువలతో కూడి, ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం ఉందో లేదో చూశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు అందిస్తున్న భోజనం రుచి, నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేకంగా



దృష్టిసారించిందని.. ఈ పథకం విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతం, విద్యా పురోగతిపై సానుకూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.. తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యార్థులు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని, తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించబోమని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సంతృప్తి స్థాయిని పెంచేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణకు అందరూ సహకరించండి



జాతీయ రహదారిపై ఉన్న ఆక్రమణలను ఈ నెల 20 నుంచి తొలగించనున్నట్లు ఎంఎల్ఏ కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. తిరువూరు మున్సిపల్ కార్యాలయంలో అర్డీవో, కమిషనర్, ఎన్ హెచ్ అధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. రామచంద్రాపురం నుంచి తిరువూరు వరకు 36కి.మీ మేర ఆక్రమణల తొలగింపునకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామన్నారు. సోమవారం నుంచి తిరువూరు, అనంతరం విస్సన్నపేటలో ఈ ప్రక్రియ చేపడతామని, రహదారి విస్తరణకు అందరూ సహకరించాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించండి

- కలెక్టర్ లక్ష్మీశా



నందిగామ, ఏప్రిల్ 17,(మనం న్యూస్): కలెక్టర్ లక్ష్మీశా శుక్రవారం నందిగామలో ఆకస్మిక పర్యటన చేశారు. డివిఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యా బోధనపై విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాస స్థాయిని పరీక్షించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. స్థానిక హెల్త్ సెంటర్ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించడంతో పాటు రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

## పెనుగొలనులో పోషణ్ పక్వాడ కార్యక్రమం



గంపలగూడెం, ఏప్రిల్ 17,( మనం న్యూస్): గంపలగూడెం మండలం పెనుగొలనులో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య శాఖ అధికారులు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీజన్లో లభించే పండ్లు, సంప్రదాయ బద్ధంగా లభించే చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని వివరించారు. వేసవికాలంలో బాలింతలు, గర్భిణీలు, ఆరేళ్లలోపు చిన్నారులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

# ప్రతి రోగికి కార్పొరేట్ వైద్యం

- రోగులకు అందించే సేవల్లో రాజీ ప్రసక్తే లేదు
- ఆసుపత్రి సేవలపై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

పి.మీరాహుస్సేన్ ఖాన్,

(విజయవాడ,మనం బ్యూరో): ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది కృషిచేయాలని, ఆసుపత్రి సేవలపై పూర్తిస్థాయిలో సంతృప్తి



వ్యక్తం కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం నందిగామ పట్టణంలోని డీవీఆర్ కాలనీ యూపీహెచ్సీతో పాటు స్థానిక సీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలు, అవుట్పేషెంట్ (ఓపీ) రిజిస్టర్, ఔషధ నిల్వలు, ల్యాబ్ పరీక్షలు, టీకాల కార్యక్రమం తదితర విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక శ్రద్ధతో సేవలు అందించాల్సిన అవసరముందన్నారు. వేసవి కాలం నేపథ్యంలో జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి



సూచించారు. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేస్తున్నారని, వాటిని పరిశీలించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్ది సేవల నాణ్యతను మెరుగుపరచుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ అర్డీఓ పోసిబాబు, తహశీల్దారు సురేష్ బాబు, డివిఆర్ హస్పటల్ చైర్మన్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు






అమరావతి, 17, ఏప్రిల్ ,మనం ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ కు హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఫుల్ బెంచ్ ఘన వీడ్కోలు పలికారు. హైకోర్టు న్యాయమూర్తి వి.జస్టిస్ శ్రీనివాస్ పదవీ విరమణ చేయనున్న సందర్భాన్ని పురస్కరించు కుని వీడ్కోలు కార్యక్రమం హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జస్టిస్ వి. శ్రీనివాస్ నిబద్ధత కలిగిన న్యాయమూర్తని కొనియాడారు. జస్టిస్ వి. శ్రీనివాస్ కృష్ణాజిల్లా తిరువూరులో లక్ష్మణరావు, సుశీలాకుమారి దంపతులకు ఏప్రిల్ 18, 1964లో జన్మించారని,1988వ సంవత్సరంలో నూజివీడు బార్ కౌన్సిల్ సభ్యుడిగా, న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారని తెలిపారు. ఆగస్టు 4, 2022న హై కోర్టు న్యాయమూర్తిగా నియమకం అయ్యారని తెలిపారు.జస్టిస్ వి. శ్రీనివాస్ తన పదవీ కాలంలో అనేక కీలకమైన తీర్పులను వెలువరించారని, న్యాయ వ్యవస్థకు విశేష సేవలు అందించారని కొనియాడారు. జస్టిస్ వి. శ్రీనివాస్ జిల్లా,సెషన్స్ జడ్జీగా, రిజిస్ట్రార్ గా వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు.పదవీ విరమణ అనంతరం జస్టిస్ వి. శ్రీనివాస్ శేష జీవితం ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నానని ప్రధాన న్యాయమర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. అనంతరం అడిషినల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభునాథ్ వాసిరెడ్డి లు జస్టిస్ వి.శ్రీనివాస్ కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.తన విద్యార్థి దశ నుండి న్యాయవాదిగా,న్యాయమూర్తిగా ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ప్రతి దశలోనూ ఉత్తమ సలహాలు అందించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. లక్ష్మీనారాయణ, న్యాయవాదులు జస్టిస్ వి. శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.





# ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం సహకారం



▸▸ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

నందిగామ,ఏప్రిల్,17,(మనం న్యూస్): ప్రకృతి వ్యవసాయం రైతుకు ఎంతో మేలు చేస్తుందని,ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. నందిగామ మండలం కంచేల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు. కంచేల గ్రామంలోని రైతు సిచ్ వి.ఎన్. మహేంద్ర పొలంలో మామిడి తోటలో ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగించే జీవ ఉత్ప్రేరకాలు అయిన ద్రవ జీవామృతం, కీటకనాశిని, దశపర్ణి కషాయాల తయారీలో పాల్గొన్నారు. అలాగే ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పిఎండిఎస్)లో పాల్గొని విత్తన గుళికల తయారీని పరిశీలించారు. విత్తనాలు గుళికలుగా చేసి భూమిలో వేయడం వల్ల 6 నెలల వరకు విత్తనాలకు ఎలాంటి నష్టం కలగకుండా ఉండి, కొద్దిపాటి వర్షపాతం పడిన వెంటనే మొలకెత్తుతాయని తెలుసుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్చార్జ్ వి. నాగ ప్రమీల రాణి , ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,నందిగామ డివిజన్ ఎడిఏ ఐకే శ్రీనివాస్ , అగ్రికల్చర్ అధికారులు, నందిగామ ఆర్డీఓ పోసిబాబు, తహశీల్దారు ఎన్. సురేష్ బాబు,, డిడిఓ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ



తిరువూరు, ఏప్రిల్ 17,(మనం న్యూస్): తిరువూరు కోర్టు ఆవరణంలో అనంతపురం జిల్లాలో న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ తిరువూరు న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరించారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పాల్గొని న్యాయవాదుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

# స్వీయ గణనతో దోషరహిత డేటా!

▸▸ ఈ ప్రక్రియలో ఉత్సాహంతో భాగస్వాములుకండి

▸▸ అందుబాటులో https://se.census.gov.in పోర్టల్

▸▸ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఏప్రిల్, 17,(మనం ప్రతినిధి): స్వీయ గణనతో దోషరహిత డేటాతో పాటు సమయం ఆదా అవుతుందని.. ప్రతిఒక్కరూ డిజిటల్ జన గణన తొలిదశలో భాగంగా ప్రారంభమైన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్ - ఎస్ఈ)లో ఉత్సాహంగా పాల్గొని తమ ఇంటి నుంచే సమాచారాన్ని నమోదు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. శుక్రవారం నగరంలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో సెన్సస్-2027కు సంబంధించి ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెన్సస్-2027కు సంబంధించిన తొలి దశ (హౌస్ లిస్టింగ్ హౌసింగ్ సెన్సస్)పై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు వీలుకల్పించడం జరిగిందని.. ప్రజలు https://se.census.gov.in పోర్టల్ ద్వారా వివరాలను పొందుపరచాలన్నారు. 34 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిన అనంతరం 11 అంకెల విశిష్ట సంఖ్య (ఎస్ఈ ఐడీ) జనరేట్ అవుతుందని.. త్వరలో జరిగే డోర్ టు డోర్ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఎస్ఈ ఐడీని వారికి చూపించడం ద్వారా డేటా పరిశీలన, ధ్రువీకరణ పూర్తవుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు

నందిగామ, ఏప్రిల్ 17,(మనం న్యూస్): నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతపురం జిల్లాకు చెందిన న్యాయవాది చంద్రశేఖర్రెడ్డిపై కనగానపల్లి పోలీస్ సిబ్బంది చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఎస్సై, సర్కిల్ ఇన్స్పెక్టర్, 8మంది సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ను అమలుచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.



# అన్నదాతల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం

తిరువూరు,ఏప్రిల్ 17, (మనం న్యూస్): తిరువూరు మండలం కోకిలంపాడు సమీపంలో కట్లేరు సప్లై ఛానల్ పూడికతీత పనులను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కాలువ ద్వారా ఏడు చెరువులకు సాగునీరు అందుతుందని, రైతుల కష్టాలను తీర్చేందుకే ప్రక్షాళన పనులు చేపట్టామని ఆయన తెలిపారు. అన్నదాతల సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. అనంతరం అధికారులతో కలిసి స్థానిక చెరువులను పరిశీలించి, నీటి సరఫరాపై పలు సూచనలు చేశారు.



# దుర్గమ్మ అన్నప్రసాదాలు అద్భుతం

▸▸ దేవాదాయ శాఖ కార్యదర్శి

విజయవాడ, ఏప్రిల్17,( మనం న్యూస్): విజయవాడ దుర్గమ్మ ఆలయంలో అన్న ప్రసాదాల ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్లాల్ తెలిపారు. శుక్రవారం ఆయన అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈవో శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ పాల్గొన్నారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్న అధికారుల చర్యలు ప్రశంసనీయమని భక్తులు అన్నారు.



# నేరస్తులు తస్మాత్ జాగ్రత్త




**బెట్టింగ్ లకు పాల్పడే వారిపై ఉక్కుపాథం**
**360 డిగ్రీల నిఘా**
**ఎవ్వరిని ఉపేక్షించేది లేదు.**
**నేరం చేస్తే ఎట్టి పరిస్థితులలో తప్పించుకోలేరు**
**ఎటువంటి నేరాలలో పట్టుబడిన వారందరికి డ్రగ్ టెస్ట్**
**నేరం చేయాలంటే బయపడే విధంగా అష్ట దిగ్బంధన చర్యలు**
**నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు**

విజయవాడ సెంట్రల్, ఏప్రిల్ 17 (మనం న్యూస్): పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు.గత మూడు సంవత్సరాలలో క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడుతూ దొరికిన వారికి భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాలపడవద్దని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వారందరికి మత్తు పధార్థాలకు అలవాటు పడ్డారేమో అని డ్రగ్ మెడికల్ కిట్స్ లతో తనిఖీలలు నిర్వహించారు.ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ. ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా జరుగుతున్న బెట్టింగ్ కార్యకలాపాలను సమూలంగా నిర్మూలించడానికి సైబర్ క్రైమ్ డి. సి. పి. కృష్ణ ప్రసన్న ఆద్వర్యంలో ఒక స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేయడం జరిగింది. బెట్టింగ్ లకు పాల్పడుతున్న వారిపై హైటెక్ నిఘా ఏర్పాటు చేసి, బెట్టింగ్ నెట్వర్క్లపై అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు, వెబ్సైట్లు, డార్క్ వెబ్ కార్యకలాపాలపై నిరంతరం పటిష్టమైన నిఘా ఉంచుతూ, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్లలో బెట్టింగ్ ప్రచారాలను ట్రాక్ చేయడంతోపాటు ఎప్పటికప్పుడు సిబ్బందితో గ్రౌండ్ లెవెల్ సమాచారాన్ని సేకరించి వాటిపై నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కేవలం బెట్టింగ్ ఆడేవారిని మాత్రమే కాకుండా, ఈ వ్యవస్థను నడిపిస్తున్న మూలాలను (రూట్స్ ) కనిపెట్టి వాటిని పూర్తిగా నిర్మూలించడం దీని ప్రధాన ఉద్దేశ్యంగా చేసుకుని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కేవలం ఆన్లైన్ మాత్రమే కాకుండా, 'గేమింగ్ హౌస్'ల పేరుతో రహస్యంగా సాగే ఆఫ్లైన్ బెట్టింగ్ల పట్ల కూడా కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది.ముఖ్యంగా అనుమానిత వ్యక్తుల బ్యాంక్ ఖాతాలను పరిశీలించి, సీడీర్ మరియు ఐపీడీర్ మొదలైన అధునాతన విశ్లేషణ ద్వారా నిందితులను గుర్తించడం జరుగుతుంది. ప్రస్తుతం బూట్లెగ్గర్స్ మరియు డ్రగ్స్ నేరస్థులపై ప్రయోగించే పిడి యాక్ట్ పరిధిలోకి ఆన్లైన్ మరియు క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులపై కూడా తీసుకువచ్చే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపడుతున్నాము.

## ఎటువంటి నేరాలలో పట్టుబడిన వారంధరికి డ్రగ్ టెస్ట్ నిర్వహించే విధంగా చర్యలు

క్రికెట్ బెట్టింగ్కు పాల్పడే వారు, గొలుసు దొంగతనాలు, మోటార్ సైకిల్ దొంగతనాలు మరియు సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడే వారు గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగంతో సంబంధం కలిగి ఉంటారనే అనుమానంతో పట్టుబడిన వారందరికీ డ్రగ్ టెస్ట్ లను నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా ఈవ్ టీజర్స్, మహిళలను వేధించే వారిని, రోడ్ల మీద, ఆటోల్లో లేదా వైన్ షాపుల పక్కన కూర్చుని మద్యం సేవించే వారికి కూడా డ్రగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. ఒక్కసారి పాజిటివ్ వచ్చిందా వారిని పదేపదే తనిఖీ చేస్తూ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఉధా:నిన్న ఒక మోటార్ సైకిల్ దొంగతనాలు చేసే యువకుడికి టెస్ట్ నిర్వహించాము అతనికి పాజిటివ్ వచ్చింది. విచారిస్తే జనవరిలో గంజాయి తగినట్లు చెప్పాడు, మూడు నాలుగు నెలల తర్వాత కూడా ఈ పరీక్షల్లో పాజిటివ్ వస్తుంది. పోలీసు కమిషనర్ రేట్ పరిధిలో నేరస్తులు ఎవ్వరూ తప్పించుకోలేరుఎన్.టి.ఆర్ పోలీసు కమిషనర్ రేట్ పరిధిలో హైవే కెమెరాలు, ఎఫ్ ఆర్ ఎస్ కెమెరాలు మరియు ఏ ఎన్ పి ఆర్ కెమెరాలు మరియు అత్యాధునిక సాంకేతికతను వినియోగించడం జరుగుతుంది. ఈ సాంకేతికత కారణంగా నేరస్తులు తప్పించుకునే అవకాశం లేదు. 360 డిగ్రీల ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. ఫోన్ కాల్స్, బ్యాంక్ లావాదేవీలు మరియు డ్రగ్ నెట్వర్క్ లింక్లన్నీ బయటపడతాయి. ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలో నేరం చేయాలంటే నేరస్థులు బయపడే విధంగా ప్రతి నేరస్థుడిని (360 డిగ్రీలు) అన్ని విధాలుగా పరీక్షించి చట్టపరంగా శిక్షించడం జరుగుతుంది.త్వరలో డ్రగ్స్ పై దండయాత్ర 3.0 డ్రగ్స్ పై దండయాత్ర 3.0 పేరుతో ప్రతి కళాశాల/ స్కూల్ విధ్యార్థులకు డ్రగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. త్వరలో కళాశాల/ స్కూల్ యజమాన్యాలతో మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కళాశాల/ స్కూల్ కు స్ప్రైజ్ తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ తనిఖీలలో 100 శాతం విధ్యార్థులకు నెగిటివ్ వస్తే ఆ కళాశాలకు డ్రగ్స్ ఫ్రీ సర్టిఫికేట్ ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది. లింగబేధం లేకుండా అందరికీ ఈ టెస్టులు చేస్తాం.యువత మరియు విద్యార్థులకు సూచన ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటివరకు అలవాటు ఉన్నా సరే, ఇకనైనా మానుకోవాలి, ఒకవేళ పట్టుబడితే పోలీసుల చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయి.ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ తోపాటు డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్ కె.జి.వి.సరిత కె.కృష్ణ ప్రసన్న ఏ.సి.పి.లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావును సత్కరించిన ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ



విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 17 (మనం న్యూస్ )శుక్రవారం సింగ్ నగర్లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన సందర్భంగా, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ:- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఒక సాధారణ కార్యకర్తగా ప్రారంభమై తన కృషి, నిబద్ధతతో ఎదిగి నాయకుడిగా నిలిచిన బొండా ఉమామహేశ్వరరావు పార్టీకి అపార సేవలు అందించారని పేర్కొన్నారు, కార్యకర్తలను ప్రోత్సహిస్తూ, వారిని నాయకులుగా తీర్చిదిద్దడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు, తెలుగుదేశం పార్టీ బలాన్ని ప్రజల్లో చాటి చెప్పి, ప్రతి ఎన్నికలో పార్టీ విజయానికి కృషి చేసిన నేతగా నిలిచారని అన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన పోలిట్ బ్యూరో సభ్యునిగా కూడా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, గెలుపు-ఓటములకు అతీతంగా ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు, సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు సొంత ఇంటి బిడ్డలాగా ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఉదయం నుండి రాత్రి వరకు ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలను పరిష్కరించే ప్రజానాయకుడిగా ఆయన పేరు సంపాదించారని తెలిపారు.2024 ఎన్నికలలో ఎన్టీఆర్ జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలుపొందటం ద్వారా రికార్డు సృష్టించారని, ఆ విజయంతోనే ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందారని పేర్కొన్నారు, గెలుపొందిన తర్వాత కూడా సెంట్రల్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే 350 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు.అభివృద్ధితో పాటు పార్టీ బలోపేతంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తూ, డివిజన్ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తూ, ముఖ్యంగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పెద్దపీట వేస్తూ అనేకమందికి నామినేటెడ్ పదవులు అందజేసిన నాయకుడిగా ఆయన నిలిచారని గద్దె అనురాధ తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి నిత్యం సేవలందిస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా బొండా ఉమామహేశ్వరరావు గారు ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు, ఇలాంటి నాయకత్వాన్ని గుర్తించిన రాష్ట్ర పార్టీ అధిష్టానం వారికి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి అప్పగించడం ఎంతో సముచితమని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అలంకరించి రాష్ట్రానికి, పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పార్లమెంట్ కమిటీ సభ్యులు :- షేక్ గౌసియా కార్యదర్శి, గరిమెళ్ళ రాధిక కార్యదర్శి, పలగాని భాగ్యలక్ష్మి కార్యనిర్వాహక కార్యదర్శి, వింజమూరి సతీష్ అధికార ప్రతినిధి లను సత్కరించారు...ఈ కార్యక్రమంలో:- తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, దేవరపు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు...

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల పనులపై దృష్టి సారించండి

**మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



జగ్గయ్యపేట ఏప్రియల్ 17 మనం న్యూస్: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులనుమరింత వేగవంతంగా చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అధికారులను ఆదేశించారు.చిల్లకల్లు జగ్గయ్యపేట మండల కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రెవెన్యూ సంబంధిత అంశాలు, విద్యుత్ సరఫరా, వ్యవసాయం (అగ్రికల్చర్), తోటల సాగు (హార్టికల్చర్) వంటి అన్ని శాఖలకు సంబంధించిన పనుల పురోగతిని పరిశీలించారు.అలాగే ప్రతి శాఖ అధికారులు తమ తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను వివరించగా, గ్రామాల అభివృద్ధికి మరింత వేగం తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొని, గ్రామాల అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనోహర్, ఎంపీడి ఓ మాధవ శర్మ, ఎం ఈ ఓ ఎల్ . చిట్టిబాబు,రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, రావూరి విశ్వనాథం, జిల్లా రైతు సంఘం నాయకులు గడ్డం హుస్సేన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇస్లావత్ శ్రీను నాయక్, దర్శి విజయ నరసింహారావు, ముత్తవరపు వెంకటేష్, డోకుపర్తి విష్ణు, మూడు రాంబాబు, బాణావతు పెద్ద రవి,అత్తులూరి కృష్ణ, గంగవరపు వెంకటేశ్వరరావు, మల్లెబోయిన జ్వాల, అనుమాల వేదాద్రి, ఇస్లావత్ జ్వాల నాయక్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సయ్యద్ భాష, కాసరగడ్డ జనార్ధన్, బోల్నీడి అప్పారావు, శీలం లక్ష్మయ్య, షేక్ ఉమ్మర్, షేక్ సుభాని, ముల్లంగి మధు, బలభద్ర గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.